విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల | ఆదివారం 6 అక్టోబర్ 2024 | పేజీలు : 5 వేల : 2.00


# డిజిటల్ అరెస్ట్ అని బెదిరించి

# వృద్ధుడి నుంచి 3 లక్షలు దోపిడీ




**మన వార్త** సైబర్ నేరగాళ్లు కొత్త రకం మోసాలకు పాల్పడుతున్నారు. వీడియో కాల్ చేసి, డిజిటల్ అరెస్ట్ అంటూ అమాయకులను బెదిరిస్తున్నారు. పోలీస్ యూనిఫామ్స్ వేసుకోవడమే కాకుండా వారున్న ప్లేస్ పోలీస్ స్టేషన్, కోర్టు హాల్ తరహా సెట్టింగులతో కూడి ఉండటంతో చాలా మంది నిజమని నమ్మి మోసపోతున్నారు. తాజాగా హైదరాబాద్ అమీర్ పేట్ కు చెందిన ఓ రిటైర్డ్ ఉద్యోగి (72) కూడా ఇలా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయాడు. అమీర్?పేట్?కు చెందిన సదరు వృద్ధుడికి ముంబై పోలీసుల పేరుతో వీడియో కాల్ చేశారు. కోట్లాది రూపాయల స్కామ్ లో అతడి పేరు బయటకు వచ్చిందని, తాము ఇంటరాగేషన్ చేస్తున్నామని బ్లాక్ మెయిల్ చేశారు. "మిమ్మల్ని డిజిటల్ అరెస్ట్ చేశాం. వీడియో కాల్ నుంచి పక్కకు వెళ్లకూడదు. మేం చెప్పింది చెప్పినట్టు చేసి విచారణకు సహకరించాలి. లేకుంటే అరెస్ట్ చేసి జైలుకు పంపుతాం' అని భయపెట్టారు. బాధితుడి నుంచి రూ. 3.30 లక్షలు వసూలు చేశారు. తర్వాత మోసపోయానని గుర్తించిన ఆ వృద్ధుడు శుక్రవారం సిటీ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. రూ. 300 కోట్ల స్కాంతో లింక్ ఉందని.. బాధితుడికి వాట్సాప్ మెసేజ్ వచ్చింది. అతడి మొబైల్ నంబర్‌తో ఫైనాన్సియల్ సైబర్ స్కామ్ జరిగినట్లు అందులో పేర్కొన్నారు. తర్వాత పోలీస్ యూనిఫాంలో ఉన్న ఓ వ్యక్తి వీడియో కాల్ చేశాడు. నరేశ్ గోయల్ అనే వ్యక్తి రూ. 300 కోట్లు స్కామ్ చేసినట్లు చెప్పాడు. ముంబైలోని తమ స్టేషన్ లో విచారణకు హాజరుకావాలని చెప్పాడు. ఏడేండ్ల జైలు శిక్ష అని బెదిరించి.. ఈ కేసులో పెనాల్టీ కింద ఆర్‌బీఐకి రూ. 5 లక్షలు చెల్లించాలని.. లేకపోతే 7 ఏండ్లు జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని వీడియో కాల్ లో వృద్ధుడిని బెదిరించారు. అతడి ఆర్థికలావాదేవీలు, బ్యాంక్ అకౌంట్ల వివరాలు తెలుసుకున్నారు. ఆర్‌టీజీఎస్ ద్వారా డబ్బు ట్రాన్స్‌ఫర్ చేయాలని ఒత్తిడి చేశారు. కంటిన్యూగా వీడియో కాల్‌లోనే ఉంచారు. అరెస్ట్ తప్పదని భయపెడుతూ రూ. 3.30 లక్షలు వసూలు చేశారు. ఆ తరువాత కాల్ కట్ చేశారు. ఆ తర్వాత కొద్దిసేపు భయాందోళనకు గురైన బాధితుడు తేరుకుని, తనకు తెలిసిన వారితో విషయం చెప్పాడు. సైబర్ నేరగాళ్లు కాల్ చేసినట్లు గుర్తించాడు. సిటీ సైబర్ క్రైమ్ పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సుజాతనగర్ లో ఉరుములు, మెరుపులతో భారీ వర్షం...




**మన వార్త** ఉరుములు మెరుపులతో కూడిన గాలివాన బీభత్సం సృష్టించింది. సుజాతనగర్ నుంచి సీతంపేట వెళ్లే దారిలో ఉన్న ముత్యాలమ్మ గుడి పక్కనే ఉన్న భారీ తుమ్మ చెట్టు ఒక్కసారిగా విరిగి గుడిపై పడింది. దీంతో గుడి పూర్తిగా కూలిపోయింది. వర్షం, ఈదురుగాలులతో గుడిలో ఆగిన ఒక వ్యక్తి పై కొమ్మలు పడడంతో గాయాలయ్యాయి. అక్కడే ఉన్న రెండు ద్విచక్ర వాహనాలు సైతం ధ్వంసమయ్యాయి. స్థానికులు గుడి వద్దకు చేరుకుని కొమ్మలు తొలగించి గాయాలైన వ్యక్తిని ఆసుపత్రికి తరలించారు. దేవాలయం కూలడంతో గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు.

# ఆన్‌లైన్ బెట్టింగ్‌తో అప్పులపాలు


## పొలం అమ్మినా అప్పు తీరకపోవడంతో కుటుంబం ఆత్మహత్య..




**మన వార్త** ఆన్‌లైన్ బెట్టింగ్ కారణంగా అప్పులపాలై వాటిని తీర్చలేక ఓ కుటుంబం ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలో వెలుగుచూసింది. వడ్డేపల్లి గ్రామానికి చెందిన రంగననేని సురేష్, హేమలత దంపతుల కుమారుడు హరీష్ ఆన్‌లైన్ బెట్టింగ్స్‌కు అలవాటు పడ్డాడు. లక్షల్లో అప్పు చేసి మరీ ఆన్‌లైన్‌లో బెట్టింగ్ పెట్టి గేమ్స్ ఆడాడు. అతనికి ఉన్న ఈ దురలవాటు వల్ల కుటుంబం అప్పుల్లో కూరుకుపోయింది. కొడుకు చేసిన పనికి ఆ కుటుంబం తీవ్ర మనస్తాపానికి గురైంది. ఆ బాధను దిగమింగుకుని కొడుకు చేసిన రూ. 30 లక్షల అప్పు తీర్చేందుకు ఉన్న పొలాన్ని అమ్మేశారు. అయినప్పటికీ అప్పు తీరకపోవడంతో అప్పుల బాధతో ఆ కుటుంబం శుక్రవారం (అక్టోబర్ 5, 2024) రాత్రి ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు, ఏసీపీ శ్రీనివాస్ ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మృతదేహాలను బోధన్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ సమాచారాన్ని ఆన్ లైన్ గేమ్స్, బెట్టింగ్ నిర్వహించే వారు, సైబర్ నేరగాళ్లు కొనుక్కుంటారు. ఈ సమాచారాన్ని ఆధారం చేసుకుని వారి నంబర్లకు, టెలిగ్రాం, వాట్సాప్?లో శుభాకాంక్షలు తెలుపుతూ.. మీరు ఆన్?లైన్?లో డబ్బు సంపాదించే ప్లాట్ ఫామ్ కు ఎంపిక అయ్యారు అంటూ లింక్ పంపిస్తారు. లింక్ ఓపెన్ చేస్తే వాట్సాప్ లేదా టెలిగ్రాం చాట్ లోకి వెళుతుంది. అక్కడ ఇతర దేశాల వ్యక్తుల పేర్లు, ఇతర దేశాల నంబర్లతో వారి వాట్సాప్ , టెలిగ్రాంలు ఉంటాయి. రిజిస్టర్ ఎలా అవ్వాలి, ఎలా డబ్బులు డిపాజిట్ చెయ్యాలి, ఎలా ఆటలలో ఇన్వెస్ట్ చెయ్యాలి, ఎంత డబ్బు పెడితే ఎంత డబ్బు వస్తుంది, అనే పూర్తి వివరాలు అందిస్తారు. 100 రూపాయల నుండి మొదలుకొని ఎంత డబ్బు అయినా అందులో డిపాజిట్ చేయవచ్చు. ఇందులో కలర్ గేమ్, క్యాసినో, రమ్మి, తీన్ పత్తి ఇలా సుమారుగా 1500కు పైగా వెబ్ సైట్లు, అప్లికేషన్‌లు ఉన్నాయి.

# హైడ్రా కూల్చివేతలను

## ఇప్పటికిప్పుడు ఆపలేం హైకోర్టు...




**మన వార్త** హైడ్రా కూల్చివేతలను ఇప్పటికిప్పుడు ఆపలేమని హైకోర్టు చెప్పింది. హైడ్రా.. నిబంధనలకు విరుద్ధంగా కూల్చివేతలు చేపడుతున్నదని, వాటిని వెంటనే ఆపాలని ప్రజాశాంతి పార్టీ చీఫ్ కేఏ పాల్ హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. దీనిపై చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జె. శ్రీనివాసరావుతో కూడిన డివిజన్ బెంచ్ శుక్రవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా కేఏ పాల్ వ్యక్తిగతంగా వాదనలు వినిపించారు. "చెరువుల రక్షణ చర్యలు అభినందనీయం. కానీ, ఆ చర్యలు చట్ట ప్రకారం ఉండాలి. పేదల ఇండ్లను కూల్చేస్తున్న హైడ్రా.. పెద్దల ఇండ్లను కూల్చడం లేదు. సీఎం సోదరుడి ఇంటికి నోటీసు ఇచ్చి 30 రోజులైనా ఇప్పటి వరకు కూల్చివేతలు చేపట్టలేదు. నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న హైడ్రా కూల్చివేతలపై స్టే విధించాలి' అని కోరారు. "సర్వే చేసి ఆక్రమణలను గుర్తించాకే నోటీసులు ఇవ్వాలి. ఇండ్లను ఖాళీ చేయడానికి నెల రోజుల టైమ్ ఇవ్వాలి. ఇండ్లు కోల్పోయిన పేదలకు పరిహారంతో పాటు పునరావాసం కల్పించేలా ప్రభుత్వానికి ఉత్తర్వులు జారీ చేయాలి' అని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన హైకోర్టు 'అక్రమంగా ఎవరి ఇండ్లను కూల్చారో, ఎవరి ఇండ్లను కూల్చుతున్నారో వివరాలు ఏమైనా ఉన్నాయా? ఆధారాల్లేకుండా అక్రమంగా కూలుస్తున్నారంటూ స్టే ఇవ్వమంటే ఎట్ల? వివరాలేమీ లేకుండా గాలి మాటలతో స్టే ఆర్డర్ అడిగితే ఇవ్వలేం' అని చెప్పింది. ప్రభుత్వ వాదనలు విన్న తర్వాతే తగిన ఉత్తర్వులు ఇస్తామని స్ప ష్టం చేసింది. కౌంటర్ దాఖలు చేయాలని హైడ్రా, ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది.

# గుడికి వెళ్దామని నమ్మించి గ్యాంగ్‌రేప్



వరంగల్ కొన్నేళ్లుగా ఉన్న పరిచయంతో గుడికి వెళ్దామని మాయమాటలు చెప్పి ఓ విద్యార్థినిపై సామూహికంగా అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ మేరకు ముగ్గురు నిందితులను ఇంతేజార్‌గంజ్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ చేశారు. కేసుకు సంబంధించిన వివరాలను వరంగల్ ఏసీపీ నందిరాంనాయక్ శుక్రవారం వెల్లడించారు. భూపాలపల్లి హనుమాన్‌నగర్‌కు చెందిన తాటి శివరాజ్‌కుమార్ లక్నేపల్లి బిట్స్ కళాశాలలో బీటెక్ సెకండ్ ఇయర్ చదువుతున్నాడు. గోదావరిఖనికి చెందిన కూచన మణిదీప్, సీనియర్ విద్యార్థి వివేక్‌తో శివరాజ్‌కుమార్ పరిచయం పెంచుకున్నాడు. బాధిత విద్యార్థినితో శివరాజ్‌కుమార్‌కు మూడేళ్ల క్రితం పరిచయం ఏర్పడింది. ఈ క్రమంలో ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుందామని ఆమె వెంటపడగా స్నేహితులుగానే ఉందామని ఆమె తేల్చిచెప్పింది. గతనెల 15వ తేదీన లక్నేపల్లిలో ఆ ఇద్దరు మిత్రుల వద్ద శివరాజ్‌కుమార్ తన ప్రేమ వ్యవహారాన్ని వివరిస్తాడు. ఈక్రమంలో బొల్లికుంటలోని ఆమె కళాశాల ముందు కారు ఆపి ఆమెను శివరాజ్ బలవంతంగా కారులో ఎక్కించాడు. బెదిరించి వరంగల్‌కు తీసుకెళ్లి పోచమ్మమైదాన్ జంక్షన్‌లో మద్యం తాగి బస్టాండ్ సమీపంలో ఉన్న క్రిస్టల్ లాడ్జికి తీసుకెళ్లారు. అనంతరం ఆమెపై ముగ్గురు అత్యాచారానికి పాల్పడ్డారు. బాధితురాలి అరుపులతో లాడ్జి సిబ్బంది వారిని అక్కడి నుంచి పంపించారు. ఈ విషయం ఎవరికైనా చెబితే చంపేస్తామని నిందితులు బెదిరించడంతో బాధితురాలు అకడమిక్ పరీక్షలు ముగిసిన అనంతరం ఆ విషయాన్ని తన తల్లికి చెప్పింది. నాలుగు రోజుల క్రితం ఇంతేజార్‌గంజ్ పోలీస్‌స్టేషన్‌లో బాధితురాలు ఫిర్యాదు చేయగా, మహేశ్వరం వద్ద నిందితులను పోలీసులు గురువారం సాయంత్రం అదుపులోకి తీసుకున్నట్లు ఏసీపీ నందిరాంనాయక్ వివరించారు. వారి సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు పంపించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇంతేజార్‌గంజ్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్ పాల్గొన్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికా QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


# రైతు ధర్నా విజయవంతం

## భారాస శ్రేణుల్లో ఉత్తేజం



**మన వార్త** ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రూ. 2 లక్షల వరకు రుణమాఫీ చేయాలని భారాస నేతలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రంలోని అమ్మాపురం క్రాస్‌రోడ్డు వద్ద శుక్రవారం నిర్వహించిన రైతు మహాధర్నా విజయవంతం కావడం ఆ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపింది. వేలాదిగా తరలివచ్చిన రైతులతో ధర్నా ప్రాంగణం కిక్కిరిసి పోయింది. మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అధ్యక్షతన నిర్వహించిన ధర్నాలో ముఖ్య అతిథిగా మాజీమంత్రి హరీశ్‌రావు హాజరయ్యారు. ధర్నాలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఆరు గ్యారంటీలు అమలుచేయాల్సిందేనని స్పష్టం చేశారు. అనంతరం ఉమ్మడి జిల్లాకు చెందిన పార్టీ కీలక నేతలు ప్రసంగించారు. రైతులకు ఏకకాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ, ఎకరానికి రూ. 15 వేలు రైతు భరోసా, వరి ధాన్యానికి రూ. 500 బోనస్ అంటూ బోగస్ మాటలు చెప్పిన మోసకారి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. 11 పర్యాయాలు రూ. 72 వేల కోట్ల రైతుబంధును అందించిన ఘనత భారాస ప్రభుత్వానికే దక్కుతుంది.

## భవిష్యత్తు తరాల మనుగడ కోసం వన్యప్రాణులు సంరక్షణ లక్ష్యం




**-జీవవైవిధ్యం లక్ష్యంగా వన్యప్రాణుల సంరక్షణ ర్యాలీ...**

**-ఈనెల 8వ తేదీ వరకు అవగాహన, చైతన్య కార్యక్రమాలు...**

**-గజ్వేల్ రేంజ్ అటవీ అధికారి వినాయక్...**

**గజ్వేల్ అక్టోబర్ 05(మన వార్త ప్రతినిధి జీ మురళి)** అంతరించిపోతున్న వన్యప్రాణుల సంరక్షణ లక్ష్యంగా జాతీయ వన్యప్రాణుల సంరక్షణ వారం నిర్వహిస్తున్నట్లు గజ్వేల్ రేంజ్ అటవీ అధికారి వినాయక్ పేర్కొన్నారు. శనివారం గజ్వేల్ పట్టణంలో ప్రభుత్వ కళాశాల విద్యార్థులతో కలిసి 70వ జాతీయ వన్యప్రాణుల సంరక్షణ వారోత్సవ ర్యాలీ నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ముఖ్యంగా జంతుజాలం, వృక్ష జాలం సంరక్షణ లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని స్పష్టం చేశారు. దీర్ఘకాలిక లక్ష్యంతో ప్రాథమిక దశ నుండే విద్యార్థులను చైతన్యం చేయడం వన్యప్రాణుల సంరక్షణ వారోత్సవం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. జీవవైవిధ్యంలో భాగమైన మన దేశంలో జంతువులు, వన్యప్రాణులు, వృక్షాలకు ముప్పు వాటిల్లుతున్న దృష్ట్యా ప్రభుత్వం వాటి సంరక్షణకు కఠిన చర్యలు చేపడుతుందని చెప్పారు. వాటికి నష్టం జరిగితే దీర్ఘకాలం పాటు మానవ మనుగడకు ప్రమాదం వాటిల్లుతుందని, ప్రకృతి సమతుల్యతలో జంతువులు ఎంతో ముఖ్యమని అన్నారు. పర్యావరణ వ్యవస్థ ప్రమాదంలో పడకుండా భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఇప్పటినుండే వాటి సంరక్షణకు ముందడుగు వేయాలని ఆకాంక్షించారు. ఇందుకోసం ప్రత్యేక బోర్డులు సైతం ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.కాగా మొదటగా దివంగత మాజీ కేంద్ర మంత్రి వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. 200 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ ర్యాలీలో అడవులను కాపాడాలని, వన్యప్రాణులు, జంతువులను సంరక్షించాలని, వాటిని వేటాడడం చట్టరీత్యా నేరమని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ సెక్షన్ అటవీ అధికారి పవన్ కుమార్, అటవీ అధికారులు బాలేషం, అర్జున్ , సిబ్బంది కిషోర్ ప్రవీణ్ రాజు స్వామి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఉద్యోగం సాధించిన అభ్యర్థులకు సన్మానం



**హుజురాబాద్, అక్టోబర్ 05( మన వార్త ప్రతినిధి):** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన ఉపాధ్యాయ నియామక పరీక్ష - 2024లో స్కూల్ అసిస్టెంట్ తెలుగు విభాగంలో జిల్లా స్థాయి మొదటి ర్యాంకు సాధించిన హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ అక్తర్ పాషా, 5వ ర్యాంకు సాధించిన సైదాపూర్ మండలం ఎలబోతారం గ్రామానికి చెందిన కొండపర్తి సంతోష్ కుమార్ లను రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిట్ పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగుల బిక్షపతి, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు వేల్పుల రత్నం ల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించగా,ఉపాధ్యాయ నియమాకాల్లో విశేష ప్రతిభ కనబరిచినందుకు అక్తర్ పాషా, సంతోష్ కుమార్ లను వారి యొక్క కృషిని ఈ సందర్భంగా వక్తలు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు కొండ సత్యం, దేవరం పవన్ ప్రసాద్ శర్మ, ఆలేటి లక్ష్మణ్, కడార్ల కృష్ణ, సంజీవరెడ్డి, మట్టెడ ప్రకాష్, ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు వేల్పుల ప్రభాకర్, మార్తా రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి చొరవతో రోడ్డు ప్రారంభం




**కుత్బుల్లాపూర్,అక్టోబర్,05,(మన వార్త)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం 125 డివిజన్ లోని సుభాష్ చంద్రబోస్ నగర్ లో సీసీ రోడ్ పూర్తిగా పాడువటంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో బస్తి వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి.ఇంచార్జి మంత్రివర్యులు శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి 15 లక్షలు మంజూరు చేయించి ప్రారంభించిన నియోజకవర్గ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి అనంతరం బస్తి వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు ఎండి నాయక్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, బోయిని వెంకటేష్, బలరాం, పత్తి శ్రీనివాస్, శ్రీనివాస రావు, షేక్ అహ్మద్, అజయ్, పాండు, మహేష్, కాలీమ్, రహీమ్, రహిమాన్, వహీద్, ఆజాద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మహా లచ్చమ్మ గుడిలో పూజల్లో పాల్గొన్నరాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 5(మనం వార్త ప్రతినిధి )** పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని సంజయ్ నగర్ శ్రీ మహాలచ్చమ్మ దేవాలయం శ్రీ దేవి శరన్నవరాత్రుల సందర్భంగా శుక్రవారం జరిగిన పూజల్లో రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్రరావు దంపతులులిపాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవాలయం లిఅర్చకులు శ్రీమాన్ ముడుంబై మురళి కృష్ణమాచార్యులు గారు వనమా రాఘవేంద్రరావునులిను లిపూలమాల, శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో లిశ్రీ మహాలచ్చమ్మ దేవస్థానం కమిటీ సభ్యులు బాలకృష్ణ, సునీల్ బాలాజీ, కృష్ణారెడ్డి, లక్ష్మణరావు, కమలాకర్,గ్యాస్ రాము,రఘు, టిఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు బుక్యా వీరన్న, మహిళా నాయకురాలు బట్టు మంజుల, హరి, యాకేష్ తదితరులు పాల్గొన్నారు..

# విద్యుత్ మోటర్ చోరీ....



**సైదాపూర్ అక్టోబర్ 05 (మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)** మండలంలోని సోమారం ఆదర్శ పాఠశాల సమీపంలో సైదాపూర్-మొలంగూర్ ప్రధాన రహదారి పక్కన ఉన్నటువంటి మొలుగూరి తిరుపతి వ్యవసాయ బావి కి గల విద్యుత్ మోటర్ ను శనివారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసినట్టు తెలిసింది. రైతు మొలుగూరి తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం...టెక్స్ మో 5హెచ్ పి విద్యుత్ మోటర్ వ్యవసాయ బావి వద్ద నుంచి కింది పైపు, మీది పైపులైను కోసివేసి గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారని తెలిపారు. విద్యుత్ మోటర్ చోరీ విషయాన్ని స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసినట్లు తెలిపారు.

## కేసీఆర్ నిర్మిస్తాడు రేవంత్ రెడ్డి కూలుస్తాడు ఎన్ సీ సంతోష్



**గజ్వేల్ అక్టోబర్ 05(మన వార్త ప్రతినిధి జీ మురళి)** ఇద్దరి లక్ష్యం ఒకటే మూసి ప్రక్షాళన మరియు గోదావరి నీళ్లు మూసిలోకి మల్లించడం..కానీ నిర్మించిండు రేవంత్ కూలుస్తున్నాడు .మూసి రివర్ వికారాబాద్ జిల్లాల్లో మొదలై నల్గొండ వరకు ఉంటుంది ఈ మధ్యలో హైదరాబాద్ సికింద్రాబాద్ నివాసితుల డ్రైనేజీ చాలా వరకు మూసిలోకి వెళ్తుంది అని అయితే ముఖ్యమంత్రి రేవంత్ గారు ఎన్నో సందర్భాలలో 80,000 ఎనభై వేల పుస్తకాలు చదివిండు నేను గుంపు మేస్త్రి ని అని అన్నారని వీరిద్దరి పని తనం గురించి తెలియజేస్తూ రేవంత్ గురించి ఆలోచనే లేకుండా ఇండ్ల నిర్మాణాలు కుల్చేయడం మొదలు పెట్టాడు ముసి సుందరీకరణకు 1,50,000,00,0000/- లక్ష యాభై వేల కోట్ల రూపాయలు ఎందుకు అవసరమో ఇంత వరకు డిటైల్డ్ ప్లానింగ్ రిపోర్ట్ లేదు గోదావరి నీళ్లు మూసి లోకి తీసుకొని వస్తా అంటాడు మల్లన్నసాగర్ కాళేశ్వరం పనికి రావు ప్రాజెక్ట్ కూలిపోయింది అంటాడు.కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్ ఉపయోగించకుండా గోదావరి నీళ్లు మూసి లోకి తీసుకొని రాగాలుగుతుందా అని ప్రశ్నించాడు.బఫర్ జోన్స్ అని చెప్పి ఇప్పటివరకు కూడా పరిధి పై విధివిధానాలు లేకపోవడం పైగా ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా వారు అనుకున్న కొన్ని నిర్మాణాలు మాత్రమే కూల్చడం.ఇప్పటికిప్పుడు మూసి ప్రక్షాళన చేయకపోతే హైదరాబాద్ లో నివసిస్తున్న ప్రజలు అందరు కొట్టుకొని పోతారు అన్నంతల హడావిడి చేస్తూ మిగతా హామీలు పెన్షన్స్ రైతు భరోసా మహాలక్ష్మి నిరుద్యోగ భృతి గర్భిణీ స్త్రీలకు పోషక ఆహారం అస్పత్రిల్లో కనీస మందులు గురుకులాల్లో నాణ్యమైన ఆహారం బ్బతుకమ్మ చీరలు దొడ్డు బియ్యనికి బోనస్ పంటలకు కనీస మద్దతు నాణ్యమైన కరెంటు ఉత్పత్తి గ్రామ పంచాయితీలకు మున్సిపాలిటీలకు సరిపోయే నిధులు ఇలా అన్ని హామీలు పక్కన బెట్టడం.నిర్మిస్తాడు రేవంత్ కూలుస్తాడు అని ప్రజలకు ఇబ్బంది లేకుండా మూసి ప్రక్షాళన చేపట్టాలని ఇచ్చిన హామీలపై కూడా యుద్ధ ప్రాతిపదికన చెర్యలు చేపట్టాలని తెలియజేసారు.

## నిత్యం ప్రజలకు అందుబాటులో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్,అక్టోబర్,05,(మన వార్త)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు కాలనీల సంక్షేమ సంఘాల నాయకులు,ప్రజలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ షాపూర్ నగర్ లోని తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి,దేవి శరన్నవరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రికలు అందజేశారు.పలువురు తమ కాలనీలో నెలకొన్న సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు.వారి సమస్యలు విన్న మాజీ ఎమ్మెల్యే వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో మాట్లాడి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## బయటి వ్యాయామశాలకు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక నిధులు మంజూరు



**సైదాపూర్ అక్టోబర్ 05 ( మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)** సైదాపూర్ మండల కేంద్రంలోని ఎల్లమ్మ దేవాలయం సమీపంలో వెంకేపల్లి- సైదాపూర్ ప్రజలకు అందుబాటులో ఉండేలా హుస్నాబాద్ ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక నిధులు క్రింద 10 లక్షల రూపాయలు బయటి వ్యాయామశాల కు విడుదల చేశారు. ఈ సందర్భంగా శనివారం రోజు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొంత సుధాకర్ ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని సుధాకర్ మాట్లాడుతూ మండలంలోని ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండడం కోసం బయటి వ్యాయమశాలకు మంత్రి నిధులు ఇవ్వడం, దీనికి భూమి పూజ చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. త్వరలోనే ఈ వ్యాయామశాల ప్రజలందరికీ అందుబాటులోకి వచ్చాక అందరూ ఉపయోగించుకోవాలని వారు కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కూతురు విద్వాన్ రెడ్డి, బొమ్మగాని రాజు, గుర్రం వాసుదేవ్, బోనగిరి అనిల్, కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణాదేవి అలంకరణలో అమ్మవారి దర్శనం



**అక్టోబర్05 మన వార్త ప్రతినిధి** శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవాలయం కల్వకుర్తిలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడవరోజు అన్నపూర్ణాదేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది.ఉదయం సుప్రభాతంతో మొదలుకొని అమ్మవారికి అభిషేకం, ప్రత్యేక అలంకరణ మరియు దంపతులచే సామూహిక కుంకుమార్చనలు జరపడం జరిగింది. ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గారి సతీమణి శ్రీమతి ఎనుముల గీత గారు హాజరయ్యి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అవోపా వారిచే బహుమతులు ఇవ్వడం జరిగింది. అనంతరం తీర్థ ప్రసాద వితరణ మరియు విచ్చేసిన భక్తులకు అన్నప్రసాదం అందించడం జరిగింది. సాయంత్రం ఎస్ పి ఆర్ జీనియస్ విద్యార్థులచే మహిషాసుర మర్దిని స్తోత్ర పఠనం చేయడం జరిగింది మహిళలచే దాండియా కోలాటంలు మరియు అమ్మవారికి మంత్రపుష్పం ప్రదర్శ పూజలు నిర్వహించడం జరిగింది.దేవాలయ ట్రస్ట్ చైర్మన్ శ్రీ జూలూరి రమేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు గంప శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి నారాయణరాజు, దాచేపల్లి నితిన్ కుమార్, కోశాధికారులు పానుగంటి నవీన్, సంబు తరుణ్, వాస మనీష్, ఉత్సవ కమిటీ ముఖ్య సలహాదారులు దాచేపల్లి శ్రీనివాసులు, సంబు ముత్యాలు, వాస శేఖర్, గంధం కిరణ్ ప్రసాద్, గందె రవి, కల్వ రమేష్, గుబ్బ వెంకటేష్, కంది ప్రవీణ్, గార్లపాటి శ్రీనివాసులు, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, శివ జగదీశ్వర్ మరియు ఆర్యవైశ్య సంఘం అనుబంధ అనుబంధ సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

## మొహమ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు



**అక్టోబర్ 05 మన వార్త ప్రతినిధి** మహమ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని అలాంటి వారిని పోలీసులు వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని కల్వకుర్తి ముస్లీం జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు.ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ఘజియాబాద్ ప్రాంతానికి చెందిన నారింగనాథ్ అనే పూజారి ఓ బహిరంగ సభలో మహమ్మద్ ప్రవక్తపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు వ్యతిరేకంగా శనివారం కల్వకుర్తి పట్టణంలో ముస్లీం జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో ముస్లీం మతగురువులు,యువకులు పాతబస్తీలోని జామ మస్జీద్ నుండి మహబూబ్ నగర్ చౌరస్తా వరకు ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన ర్యాలీ నిర్వహించారు.అనంతరం నారింగనాథ్ పూజారి దిష్టిబొమ్మను దగ్ధం చేసి అతనిపై పోలీసులు చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ఘజియాబాద్ ప్రాంత నారింగనాథ్ అనే పూజారి మహమ్మద్ ప్రవక్త పట్ల అవమానకర తప్పుడు వ్యాఖ్యలు చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. ఇలాంటి అనుచిత వ్యాఖ్యల వల్ల దేశ వ్యాప్తంగా శాంతియుత వాతావరణంలో అన్నదమ్ముల వలె కలిసిమెలిసి వెలుగుతున్న హిందూ,ముస్లీం సోదరుల్లో మత విద్వేషాలు జరిగే ప్రమాదం ఉందని వారు అభిప్రాయపడ్డారు.నారింగనాథ్ పూజారి మాటలు ముస్లీం మతస్థుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని వెంటనే ముస్లీం సమాజానికి నారింగనాథ్ పూజారి బహిరంగ క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ఏజాస్, తహేర్అలీ,మాజీ కౌన్సిలర్ మక్బూల్,ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు సత్తార్,ముస్లీం జేఏసీ నాయకులు పప్పు, మసూద్,ఖాదర్,విక్కి,ఇంతియాజ్ ఖాన్, సోఫి,ఖాదర్, యాహియా ఖాన్,నాసర్ ఖాన్,సాలం,సోఫీ,ఖుద్దుస్, అఖిల్,మత గురువులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ 25వ వార్డ్‌లో బోర్ వెల్ ప్రారంభించిన కౌన్సిలర్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 5( మన వార్తా ప్రతినిధి )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 25వ వార్డ్ లో స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఆదేశానుసారం మస్జీద్ సెంటర్ లో బోర్ వెల్ వేసి మోటార్ పెట్టి పవర్ కనెక్షన్ ఇవ్వడం జరిగింది. ఎండా కాలం నీటి ఇబ్బంది తొలగించడానికి మున్సిపల్ ఆధ్వర్యంలో బోర్ వెల్ నడిచే విధంగా పవర్ కనెక్షన్ ఇవ్వడం జరిగింది. స్థానిక కౌన్సిలర్ సాహెరా బేగం బస్తీ పెద్దలతో కలిసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లో బస్తీ పెద్దలు ధర్మయ్య, ఎస్ డి ఆఫ్జాల్ సైండ్ల రాజు, అబ్దుల్ రెహమాన్, దామెర సంజీవ రావు, సైండ్ల శంకర్, రోహిణి నాథ్, ఎరువ శివ కుమార్, కటుకూరి శ్రీను, ఎస్ డి సలీం, ఎస్ డి ఇర్ఫాన్, ఎక్స్ కౌన్సిలర్. మొహాద్ యూసుఫ్, వార్డ్ ఆర్ పి రాజ కుమారి, ఓబి అనూష, సరోజ, రమా, విజయలక్ష్మి, క్రిష్ణ వేణి తదితరులు పాల్గొన్నారు.

## చదువుల తల్లి క్షేత్రంలో వైభవంగా నవరాత్రి మహోత్సవాలు



**-బాలత్రిపుర సుందరి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు...**

**-భక్తులతో కిటకిటలాడిన ఆలయాల నముదాయం...**

**గజ్వేల్ అక్టోబర్ 05(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

చదువుల తల్లి వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రం భక్తుల కొంగు బంగారమై విలసిల్లుతోంది. శరన్నవరాత్ర మహోత్సవ పర్వదిన సందర్భంగా శనివారం అమ్మవారు భక్తులకు బాల త్రిపుర సుందరీ దేవి అవతారంలో దర్శన భాగ్యం కల్పించారు. ఆలయ వ్యవస్థాపకులు, బ్రహ్మశ్రీ, యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేద పండితుల ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారు జామున గణపతి పూజ, పుణ్యహవాచనము, మహాభిషేకము, కలశ స్థాపన, చతుష్షష్టుప్రచార పూజలు, మూలమంత్ర హవనము, చండీ హెూమము తదితర కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులతో శంభూగిరి కొండలు అమ్మవారి నామస్మరణతో మార్మోగగా, ఆలయాల సముదాయం భక్తులతో కిటకిటలాడింది. అలాగే ఆలయం వద్ద నిర్వహించిన సాంస్కృతిక, సాహిత్య, ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులను కనువిందు చేయగా, భక్తులు తమ చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే ఆలయ సముదాయాన్ని దర్శించుకున్న భక్తులకు నిర్వాహకులు తీర్థ ప్రసాదాలతో పాటు మహా ప్రసాదం అందజేశారు.

## బహుజన బతుకమ్మ పోస్టర్ మరియు కరపత్రికలు ఆవిష్కరణ



**సైదాపూర్ అక్టోబర్ 05 (మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)**

శనివారం రోజు వెంకేపల్లి- సైదాపూర్ మండలం బస్టాండ్ ఆవరణలో బహుజన బతుకమ్మ పోస్టర్ మరియు కరపత్రికలు బతుకమ్మ సైదాపూర్ మండల కన్వీనర్ మండల జంపయ్య ఆవిష్కరించారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ సూచన మేరకు అక్టోబర్ 7 సోమవారం రోజు హుస్నాబాద్ లో బతుకమ్మ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండలజంపయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి బహుజన బతుకమ్మ నిర్వాహకులు అరుణోదయ విమలక్క పాల్గొంటారని, కార్యక్రమం విజయవంతానికి మహిళలు పురుషులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు. శనివారం రోజు బతుకమ్మ పోస్టర్ ఆవిష్కరణలో భాగంగా బహుజన కాంగ్రెస్ కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు చాడ కొండాల్ రెడ్డి , మాజీ ఎంపీపీ కామణి వీరేశం, ఠాగూర్ శివ దయాల్ సింగ్, మాజీ ఎంపీటీసీ మండల కొమురయ్య,పిల్లి కొమురయ్య,బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు మాధం స్వామి, బోనగిరి అనిల్, సుధాకర్, వేముల సాయికుమార్, వెంకటయ్య మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మి గణపతి ఫర్టిలైజర్స్ అధినేత పారిశుద్ధ కార్మికులకు చిరు సత్కారం



**(బూర్గంపాడు /మనవార్త, 05, అక్టోబర్, 24 )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర్ గ్రామానికి చెందిన శ్రీ లక్ష్మీ గణపతి ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ అధినేత కైపు లక్ష్మి నారాయణ రెడ్డి,శివలక్ష్మి దంపతులు పారిశుద్ధ మహిళ కార్మికులకు దసరా పండుగ సందర్భంగా చిరు సత్కారం చేసి నిత్యవసరాలకు కానుకగా 2వేల రూపాయల నగదును అందించారు. కైపు లక్షణాన్ని రెడ్డి చేనేత ట్రస్టు ద్వారా పలు సేవా కార్యక్రమాలు చేస్తూ ఒక సేవకుడిగా, కాంగ్రెస్ పార్టీలో చురుకైన నాయకుడిగా, రైతులకు ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ రూపంలో మేలైన మందులను అందిస్తూ రైతులు నష్టపోకుండా పలు సూచనలు చేస్తూ రైతాంగాన్ని సైతం అభివృద్ధి పథంలో నడిపిస్తూ, తను ఒక రైతుగా ఎన్నో కష్టాలు, వడిదుడుకులు ఎదుర్కొని రైతులు నకిలీ మందులతో నష్టపోకుండా ఎరువుల దుకాణం పెట్టి రైతన్నల పాలిట ఒక మిత్రునిగా, పలు సంఘ సేవ కార్యక్రమాలు చేస్తూ తనకంటూ ఒక గుర్తింపు సాధించుకున్న వ్యక్తి లక్ష్మీనారాయణ రెడ్డి. ఇటీవలే తన కుమార్తె పుట్టినరోజు సందర్భంగా గిరిజన ప్రాంతమైన బుడ్డగూడెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కావలసిన సామగ్రిని నోట్ బుక్స్, పెన్నులు పెన్సిళ్లు, జామెంట్రీ బాక్స్ ఎగ్జామ్ ప్యాడ్స్, అందించి నేటి బాలలే రేపటి పౌరులని వ్యాఖ్యానించారు. నేడు పారిశుద్ధ్య మహిళా కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ వారు చేస్తున్న సేవలు మరువలేవని దంపతులు ఇద్దరు ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో కైపులక్ష్మి నారాయణరెడ్డి, భార్య శివలక్ష్మి, ఆనంద్, తదితరులు పాల్గొని పారిశుద్ధ మహిళా కార్మికుల వృత్తినిగౌరవించారు.

## గ్రామపంచాయితి సిబ్బందికి దసరా కానుక



**ఇల్లంతకుంట అక్టోబర్ 05 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం లోని పెద్దలింగాపూర్ గ్రామంలో గ్రామపంచాయితి సిబ్బందికి దసరా కానుకగా ఏడుగురు సిబ్బందికి ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల చొప్పున అందజేసిన మాజీ సర్పంచ్ జితేందర్ గౌడ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సేవలందించడం ఎంతో గొప్ప విషయమని కొనియాడారు. పారిశుధ్య కార్మికులకు నా వంతు సహాయంగా కొంత నగదు ను అందజేయడం సంతోషంగా ఉందని అన్నారు. వారికి ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు.

## లింగన్న పెట వాగు పై తాత్కాలిక మట్టి రోడ్డు పునః ప్రయాణ సౌకర్యం

**గంభీరావుపేట అక్టోబర్ 5 మన వార్త ప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యండి హమీద్ అద్వార్యంలొ ఈరోజు సిద్దిపేట టు కామారెడ్డి వెళ్లే ప్రధాన రహదారి మధ్యలో లింగన్న పెట వాగు పై తాత్కాలిక మట్టి రోడ్డు వేయడం జరిగింది ఈరోజు కాంగ్రెస్ నాయకులు కొబ్బరికాయలు కొట్టి ఆర్టీసీ బస్సును పునః ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతూ నాడు కాంగ్రెస్ పార్టీ కి చెందిన గౌరవనీయులు మంత్రివర్యులు స్థానికులు పాటి రాజం గతంలో నాణ్యతతో కూడిన పరికరాలను ఉపయోగించి బ్రిడ్జిని నిర్మించారు. అంతేకాకుండా అతి త్వరలో నాణ్యతతో కూడిన పరికరాలను ఉపయోగించి హై లెవెల్ బ్రిడ్జిని కాంగ్రెస్ పార్టీ పెద్దలు చొరవ తీసుకొని ప్రయాణికులకు రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చేసే బాధ్యత మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ శ్రీధర్ బాబు ఆది శ్రీనివాస్ కేకే మహేందర్ రెడ్డి గౌరవనీయులు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అనుముల రేవంత్ రెడ్డి సహకారంతో హై లెవెల్ బ్రిడ్జిని అతి త్వరలో పూర్తి చేస్తారని హమీద్ భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ప్రయాణికులు కాంగ్రెస్ పార్టీని అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో హమీద్ తో పాటు జిల్లా ఉపాధ్యక్షులు కొమరిశెట్టి తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి, మూల రామచంద్ర రెడ్డి, బీసీ సంక్షేమ ప్రతినిధి పర్శహన్మండ్లు, మండల యూత్ అధ్యక్షులు గంగి స్వామి, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ పాతూరు అంజిరెడ్డి డైరెక్టర్లు భూక్య విటల్ ,కోట లింగం గెరుగంటి రాజనర్సు, యండి అజమ్ ,సింగిల్ విండో డైరెక్టర్ రాజ్వీర్, పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ (గౌరి) శంకర్, మండల బీసీ సెల్ అధ్యక్షులు గుర్రం రాజు గౌడ్ ఎస్సీ సెల్ అధ్యక్షులు పంతం సురేష్ ,పార్టీ సీనియర్ నాయకులు జంగం రాజులు రాజబోయిన లచ్చయ్య పెద్దివేని మల్లయ్య ఎగదండి మహేష్ అజ్మీర్ భాస్కర్ తాజుద్దీన్ నాంపల్లి వెంద భాస్కర్ బాబు, మరియు పార్టీ శ్రేణులు కార్యకర్తలు వివిధ గ్రామాల పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ తీరుపై పున పరిశీలన కోసం సుప్రీంకోర్టులో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పిటిషన్ దాఖలు



**,గంభీరావుపేట అక్టోబర్ 5 మన వార్త ప్రతినిధి**

జస్టిస్ చంద్ర చూడు ఎస్సీ వర్గీకరణ విషయంలో గతంలో వెలువరించిన తీర్పును పునః సమక్షించాలని చెప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తూ నిన్నటి రోజు తెలంగాణ రాష్ట్రం నుండే కాకుండా దేశంలోని అనేకమంది ఎస్సీ మాల మేధావులు ఎస్సీ వర్గీకరణ తీరుపై పున పరిశీలన కోసం సుప్రీంకోర్టులో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పిటిషన్ దాఖలు చేయడం జరిగింది అట్టి పిటిషన్ పై ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా వెనక ముందు ఆలోచించకుండా అహంకారపక్షపాత వైఖరితో పునః సమీక్ష చేయమని ప్రధాన న్యాయమూర్తి కొట్టివేయడం జరిగింది ఇట్టి సంఘటన యావత్ దేశంలో ఉన్న మాల మాల ఉపకులాలకు అవమానంగా భావిస్తూ న్యాయవ్యవస్థలోనే న్యాయం చెప్పేటువంటి కోర్టే ఏకపక్షంగా వ్యవహరిస్తే మాకు న్యాయం ఏ విధంగా జరగాలి దీని తీవ్రంగా నిరసిస్తున్నాం కచ్చితంగా పున సమీక్ష జరగాల్సిందే మాల మాదిగ మరియు ఉప కులాలు వేరు కాదు రాజ్యాంగంలోని ఆర్టికల్ 341 ప్రకారం పార్లమెంటులో సవరణ చేయాలంటే 2/3 వంతు మెజార్టీతో చేసినప్పుడే అది సాధ్యమని బాబా బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆనాడే రాజ్యాంగంలో పొందుపరచడం జరిగింది దాని ఆధారంగానే గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వర్గీకరణ నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తే అది రాజ్యాంగం ప్రకారంగా చెల్లదని గతంలోనే ఇదే అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కొట్టి వేసిన విషయం మీకు తెలియదా? మాకు న్యాయ వ్యవస్థ మీద బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ మీద ఇప్పటికీ ఎప్పటికీ గౌరవం ఉంటుంది రాజ్యాంగం లో ఉన్నటువంటి ఆర్టికల్ 341 ప్రకారంగా ఎస్సీలను విభజించవద్దు అని ఉన్నకూడా ఆయా రాష్ట్రాల ఇష్ట ఇష్టాల మీద చేసుకోవచ్చని దాదాపు గత నెల రోజుల కింద 6o1 అరుణ్ ఎగదండి రామస్వామి టేకుమల బాలయ్య దాసరి యాదగిరి దోసల రామచంద్రం పిట్ల శ్రీధర్ గాదం ఆదిత్య బండ రాజు బండ చింటూ కల్లెట్ల రవి పిట్ల రాజశేఖర్ ఎగదండి ధర్మేందర్ మల్లు పల్లె గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డి హరీష్ దోసల శంకర్ తోడేటి సుదర్శన్ చెరుపల్లి భానుచందర్ ముక్తవరం వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## జి.ఎం జి.దేవేందర్ అధ్యక్షతన జి. వెంకటస్వామి జయంతి ఉత్సవాలు



**మంచిర్యాల్ అక్టోబర్ 05 ( మన వార్త ప్రతి నిధి)**

ఈ సందర్భంగా జి.ఎం జి.దేవేందర్ మాట్లాడుతూ. ఈ జయంతి వేడుకలు సింగరేణి వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. వెంకటస్వామి చురుకైన ట్రేడ్ యూనియన్ వాది వీరు 1961 నుండి 1964 వరకు ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కు నాయకత్వం వహించారు. కేంద్ర మంత్రివర్గంలో కార్మిక మరియు పునరావాస శాఖ డిప్యూటీ మంత్రిగా పనిచేశారు. 1995-96 లో కేంద్ర జౌళి మరియు కార్మిక శాఖ మంత్రిగా కూడా పనిచేశారు. వీరు లోకసభలో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ నాయకుడి గా మరియు వివిధ పార్లమెంటరీ కమిటీలలో కూడా పనిచేశాడు. వెంకటస్వామి 1978-1982 మధ్య ఉమ్మడి ఏ.పీ కేబినెట్లో కార్మిక, పౌరసరఫరాల శాఖ మంత్రిగా కూడా పనిచేశారు. వీరు 1982-1984 వరకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చీఫ్ గా ఉన్నారు. 1969లో జరిగిన తొలిదశ తెలంగాణ ఉద్యమంలో ముఖ్య పాత్ర పోషించారు. అలాగే 2009 నుండి జరిగిన మలిదశ తెలంగాణ ఉద్యమంలో కూడా చురుకుగా పాల్గొన్నారు. వీరు సింగరేణి కి కార్మిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు సింగరేణి ఉద్యోగులకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడానికి చాలా కృషి చేసారు. అలాగే పెన్షన్ స్కీం అమలు చేయడానికి కృషి చేశారు. 2004 సంవత్సరంలో సింగరేణి %దీ×ఖీ=% నుండి బయిటికి తీసుకోరావడానికి సంస్థకు ఉన్న అప్పులను రద్దు చేయడానికి కృషి చేసారు. వీరు డిసెంబర్ 22, 2014 సంవత్సరంలో హైదరాబాద్ నందు మరణించారు. వీరి యొక్క జయంతి ఉత్సవం మనం జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం రాజేశ్వర్ రెడ్డి, ఏ.ఐ.టీ.యూ.సీ జి.ఎం కార్యాలయ ఫిట్ సెక్రెటరీ సాంబశివరెడ్డి, సి.ఎం.ఓ.ఏ.ఐ అధ్యక్షులు రమేష్,పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, డి.వై.పి.ఎం ఎం.డి ఆసిఫ్. జి.ఎం ఆఫీస్ హెచ్.ఓ.డీ లు, జి.ఎం కార్యాలయ మహిళా ఉద్యోగులు, పాల్గొన్నారు.

## మందమర్రి పట్టణంలో ఘనంగా కాక 95వ జయంతి వేడుకలు



**మంచిర్యాల్ అక్టోబర్ 05 ( మన వార్త ప్రతి నిధి)**

స్వర్గీయ మాజీ కేంద్రమంత్రి కాకా వెంకట్ స్వామి గారి 95వ జయంతి సందర్భంగా ఈరోజు మందమరి పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్ ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సోతుకు సుదర్శన్ లు మాట్లాడుతూ దాదాపు మందమరి పట్టణంలో 70 యూనిట్ల బ్లడ్ ఇవ్వడం జరిగిందని అలాగే 500 మందికి అన్నదానం ఏర్పాటు చేయడం జరిగిందని కాకా వెంకటస్వామి గారు కార్మికుల పక్షపాతి సింగరేణి సంస్థ నష్టాల బాటలో బందు చేసే పరిస్థితుల్లో సింగరేణి సంస్థను కాపాడిన గొప్ప నాయకుడు అలాగే సింగరేణి కార్మికులు పదవి విరమణ చేసినంక వాళ్ళ పరిస్థితిలో ఇబ్బంది జరగద్దని ఉద్దేశంతో పెన్షన్ స్కీం ఇప్పించిన ఘనత కాక వెంకటస్వామి గారిదేనని అలాగే మందమరి ప్రాంతవాసులు గోదావరి నీరు తాగుతున్నారంటే దానికి కాక వెంకట స్వామి గారే కారణం అలాగే హైదరాబాద్ చుట్టుపక్కల ప్రజలకు 70 వేల ఇల్లు ఇప్పించిన ఘనత కాక వెంకటస్వామి గారికి అక్కుతుందని అలాగే వారి బాటలోనే వారి తనయులు చెన్నూరు శాసనసభ్యు లు వివేక్ వెంకటస్వామి గారు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ గారు పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ గారు నియోజకవర్గంలోని ప్రతి గ్రామ గ్రామాన తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వారి బాధలు తీస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పట్టణ మహిళా అధ్యక్షురాలు గడ్డం రజిని ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు నిరువట్ల శ్రీనివాస్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పుల్లూరు లక్ష్మణ్ జిల్లా కార్యదర్శి బత్తుల రమేష్ మాజీ మండల అధ్యక్షులు కడారి జీవన్ కుమార్ ఐఎన్టీయూసీ నాయకులు కాంపల్లి సమ్మయ్య దేవీ భూమయ్య యువజన కాంగ్రెస్ నాయకులు కనకం రాజు వడ్లూరు సునీల్ కుమార్ మంద తిరుమల్ సట్ల సంతోష్ ఎండి ఆఫీస్ మంకు రమేష్ సుకూర్ నర్సింగ్ నర్సోజి రాధా సమత శివ కిరణ్ ఆంజనేయులు గౌడ్ ఉదయ్ రాజేష్ శ్రీనివాస్ కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరు కావడం జరిగింది.

## మోతుకూరి ఆగయ్య కుటుంబానికి నిత్యవసర వస్తువుల వితరణ..



**(బూర్గంపాడు /మనవార్త 05, అక్టోబర్,24)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర గ్రామానికి చెందిన మోతుకూరి ఆగయ్య వయస్సు 70 సం" భార్య ముత్తమ్మ, కుమారుడు శోభన్ బాబు వీరిది కటిక పేదరికం స్థానికుల అందరికీ విదితమే. ఆగయ్య పక్షవాతం వ్యాధితో గత కొంతకాలంగా బాధపడుతున్నాడు. ఈ కుటుంబానికి నిలువ నీడ లేక మొరంపల్లి బంజర పశువుల సంత ప్రాంగణంలో 8 సంవత్సరాలుగా తలదాచుకుంటూ జీవనం సాగిస్తున్నాడు, కుమారుడు శోభన్ టీబీ వ్యాధితోమంచానికి పరిమితమయ్యాడు, భార్య ముత్తమ్మ బస్టాండ్ ఆవరణలో మొక్కజొన్న కంకులను కాలుస్తూ వచ్చిన రూపాయి, రూపాయిని కూడబెడుతూ వచ్చిన నగదును ఆ ఇద్దరి మందులకు ప్రతినెల ఖర్చు పెడుతూ వారికి ఎటువంటి ప్రాణహాని జరగకుండా కాపాడుతూ వస్తుంది. ఈ దీనగాధాను తెలుసుకున్న దనసరి శ్రీను దంపతులు నేడు శ్రీను పుట్టినరోజు కావడంతో ఆగయ్య నివాసం ఉంటున్న ప్రాంగణానికి చేరుకొని పుణ్య దంపతులు ఊదర మనసుతో ఆగయ్య కుటుంబానికి నిత్యవసర సరుకులు వితరణ చేసి దాతృత్వాన్ని చాటుకున్నారు. నిత్యం మనం చూస్తూనే ఉన్నాం ఎందరో అభాగ్యులు నిల్వ నీడ లేక, కడుపున పుట్టిన బిడ్డలు కన్న తల్లిదండ్రులను పట్టించుకోకపోవడంతో వృద్ధాప్యంలో ఏ పని చేయలేక ఎందరో అభాగ్యులు బిక్షటన చేస్తూ బస్టాండ్ లో మరియు పశువుల సంత, దేవాలయాల్లో తల దాచుకుంటూ జీవిస్తుంటారు. ఆగయ్య కూడా వయసులో ఉన్నప్పుడు అన్ని రకాలుగా తను శ్రమించి ఆ కుటుంబం ఆలనా పాలనా చూసుకున్నాడు. వయస్సు పై పడటం, పక్షవాతం రావటంతో ఆ కుటుంబం దిక్కుతోసని స్థితిలో, ఎవరైనా అపన్నా హస్తాలు ఆదుకోవాలని కోరుతున్నారు. వారికి నిత్యవసరాలు వితరణ చేసిన ధనసరి శ్రీను దంపతులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలనిఆ వృద్ధులు వారిని దీవించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ధనసరి శ్రీను, ధనసరి నళిని, పోడియం సత్యం, గుజ్జు గోపాలకృష్ణ, నవభూమి రిపోర్టర్ శనగ మల్లేష్, ఆదివాసి మండల నాయకులు మండి భాస్కర్ లు పాల్గొన్నారు.

## ఎస్సై శివకుమార్ కి ఘనంగా సన్మానం



**,గంభీరావుపేట అక్టోబర్ 5 మన వార్తా ప్రతినిధి**
ఎస్సై శివకుమార్ ని బొకే మరియు శాలువాతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ జిల్లా బాధ్యులు మల్యాల రాజు వీర్ ఎగదండిస్వామి ఎడ బోయిన రాజు బండ రమేష్ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ మండల అధ్యక్షులు గన్నె నాగరాజు మల్లుపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డి హరీష్ ఎగదండి అర్జున్ బోగణగారి రాజనర్సు భార ధనరాజ్ పిట్ల శ్రీధర్ కల్లెట్ల రవి పిట్ల శేఖర్ ఏగదండి అరుణ్ ఎగదండి అర్జున్ గాదం ఆదిత్య పెండల సతీష్ ఎగదండి ధర్మేందర్ బండ జై ఎగదండి రామస్వామి బండ రాజు తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ లో ఘనంగా ఆర్ ఎస్ ఎస్ ర్యాలీ



**గజ్వేల్ అక్టోబర్ 05(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ గజ్వేల్ ఆధ్వర్యంలో విజయ దశమి ఉత్సవం ఘనంగా నిర్వహించారు శనివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో స్థానిక ఐ ఒ సీ కార్యాలయం నుండి ప్రధాన రోడ్డు మీదుగా అంగడి పెట్ హనుమాన్ దేవాలయం వరకు అక్కడి నుంచి ఇందిరా పార్క్ చౌరస్తా,అంబేద్కర్ చౌరస్తా,స్వామి వివేకానంద విగ్రహం ముందు నుండి ఐ ఒ సీ భవనం వద్ద గల కాలీ ప్రదేశం వరకు పెద్ద ఎత్తున ర్యాలీగా చేరుకుని సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆర్ ఎస్ ఎస్ ముఖ్యులు తెలంగాణ ప్రాంత ప్రచారక్ శ్రీధర్ జి మాట్లాడుతూ మన దేశం భారత దేశం ప్రపంచానికి దిశా నిర్దేశం చేసే సత్తా గల భారతదేశం అని ప్రతి ఒక్కరూ సేవా నిరతి కలిగి ఉండాలని ఎక్కడ ఏ చిన్న ఆపద వచ్చిన ముందుగా వారికి సహాయ సహకారాలు అందించేది ఆర్ఎస్ఎస్ అని అన్నారు గజ్వేల్ లో ఆర్ఎస్ఎస్ విజయదశమి ఉత్సవాల కార్యక్రమం, భారీ ర్యాలీకి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా కాక జయంతి...



**మంచిర్యాల్ అక్టోబర్ 05 ( మన వార్త ప్రతినిధి)**
మాజీ కేంద్రమంత్రి దివంగత కాకా వెంకటేష్ స్వామి జయంతి వేడుకలు శనివారం హైదరాబాదులో ఘనంగా జరిగాయి. ట్యాంక్ బండ్పై ఉన్న కాకా విగ్రహానికి అయిన తనయుడు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మందమరి కాంగ్రెస్ నాయకులు దొరుకు నరేష్ నేత , గుడ్ల రమేష్, శ్రీనివాస్ గౌడులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాకా చేసిన సేవలను కొనియాడారు.

## లాభాల వాటపై రాద్ధాంతం వద్దు



**మంచిర్యాల్ అక్టోబర్ 05 ( మన వార్త ప్రతినిధి )**
సింగరేణిలో కార్మికులకు మెరుగైన లాభాల వాటా ఇప్పించడంలో గుర్తింపు సంఘం ఏఐటియుసి కీలక పాత్ర పోషించిందని ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సిద్ధిరామయ్య అన్నారు. శనివారం మందమరిలో ఆయన మాట్లాడుతూ దీపావళి కూడా రూ . 93 బోనస్ కార్మికులకు చెల్లించడం జరుగుతుందన్నారు. కార్మికులకు వచ్చిన డబ్బులను వృధా చేసుకోకుండా కుటుంబం ప్రయోజనాలకు ఉపయోగించాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు మల్లేష్ , సుదర్శన్ , అక్బర్ ఆలీ, సంపత్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ ఆటలతో మారుమోగిన జీఎం కార్యాలయం




**–ఉత్తమ బతుకమ్మలకు బహుమతుల ప్రధానం. బతుకమ్మ ఆటలతో మారుమోగిన జీఎం కార్యాలయం....**
**మంచిర్యాల్ అక్టోబర్ 05 ( మన వార్త ప్రతి నిధి)**
ఈరోజు జనరల్ మేనేజర్ కార్యాలయంలో బతుకమ్మ పండుగ సందర్భంగా బతుకమ్మ ఆటపాట సంబురాలను జి.ఎం ఆఫీస్ మహిళా ఉద్యోగులు జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనరల్ మేనేజర్ జి.దేవేందర్ అతిధి శ్రీమతి జి.స్వరూపారాణి దేవేందర్ సేవాసమితి అధ్యక్షురాలు మందమరి ఏరియ హాజరయ్యారు.వారు మాట్లాడుతూ ముందుగా మహిళ ఉద్యోగులందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు, ఇంతమంది బతుకమ్మ ఆటపాటల్లో పాల్గొన్నందుకు ఆనందాన్ని వ్యక్తం చేశారు, బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళలందరికీ చాలా ప్రత్యేకమైనదని వారు అన్నారు. ఈ సందర్భంగా బతుకమ్మ ఆటపాట సంబరాలలో ఉత్తమ బతుకమ్మలకు బహుమతులు అందజేశారు. అలాగే దుర్గాదేవి ఆశీస్సులు అందరికీ ఉండాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం రాజేశ్వర్ రెడ్డి, ఏఐటీయూసీ మందమర్రి ఏరియా ఇన్చార్జి బ్రాంచ్ సెక్రటరీ కంది శ్రీనివాస్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ మరియు జి.ఎం ఆఫీస్ అన్ని డిపార్ట్మెంట్ల హెచ్.ఒ.డి లు పాల్గొన్నారు.

## గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొన్న అనిల్ రెడ్డి



**గజ్వేల్ అక్టోబర్ 05(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాన అనుచరులు ,తెలంగాణ రాష్ట్రం లోనే అతి పెద్ద మార్కెట్ గడ్డి అన్నారం వ్యవసాయ (పండ్లు)మార్కెట్ చైర్ పర్సన్ గా శనివారం ప్రమాణస్వీకారం చేసిన చిలుక మధుసూదన్ రెడ్డి టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కిగౌడ్ తో కలిసి మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొనిశుభాకంక్షలు తెలిపిన సిద్ధిపేట జిల్లా యువజన కాంగ్రెస్ అభ్యర్థి అనిల్ రెడ్డి .. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పిట్ల రాజు ,నందకుమార్ ,అర్జున్ ,శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## బీసీల హక్కుల కోసం రాజీలేని పోరాటం సాగిస్తాం...



**–బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్...**
**శంకరపట్నం,అక్టోబర్ 05(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
బీసీల హక్కుల సాధన కోసం, ఐక్యత కోసం నిరంతరం రాజీలేని పోరాటం సాగిస్తామని బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ అన్నారు.శంకరపట్నం మండల కేంద్రంలోని మాదవ సాయి గార్డెన్ లో శనివారం బీసీ ఆత్మీయ సదస్సును బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి బొంగోని అభిలాష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జక్కని సంజయ్ కుమార్ హాజరై మాట్లాడారు.. బీసీల హక్కుల కోసం రాజీలేని పోరాటం సాగిస్తామని, గ్రామ గ్రామాన బీసీలను సంఘటితం చేస్తూ, మహనీయుల స్ఫూర్తితో నిరంతర పోరాటంతో ముందుకు సాగుతామని బీసీలకు జనాభా ప్రాతిపదికన ఉద్యోగ, వ్యాపార, రాజకీయ, విద్య రంగాలలో వాటా సాధిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గజ్జెలి హనుమంతు,వంగ సత్తయ్య,ఉడిగే తిరుపతి, కొత్తపెల్లి రవి,తాడిచెర్ల తిరుపతి,సురేష్,పోచయ్య వడ్డెర,రాసమల్ల శ్రీనివాస్, గొడిశాల శ్రీకాంత్, బొంగోని హరికృష్ణ గౌడ్,కుమారస్వామి గాజుల,కృష్ణ,నూనె సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల గుండెచప్పుడు దివంగత కాక వెంకటస్వామి




**–కాకా కాంగ్రెస్ కి దిక్సూచి. పేదల గుండెచప్పుడు దివంగత కాక వెంకటస్వామి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.**
**మంచిర్యాల్ అక్టోబర్ 05 ( మన వార్త ప్రతి నిధి)**
కాంగ్రెస్ పార్టీ కురవృద్ధుడు సీనియర్ కాంగ్రెస్ నేత మాజీ కేంద్రమంత్రి దివంగత కాక వెంకటస్వామి 95వ జయంతి వేడుకలు రాష్ట్ర ప్రభుత్వం శనివారం హైదరాబాదులో ఘనంగా నిర్వహించారు. మొదట ట్యాంక్బండ్ పై ఉన్నటువంటి కాకా విగ్రహానికి ఆయన తనయులు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ పెద్దపెల్లి ఎంపీ ఆయన మనవడు వంశీ వివేకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కాక ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. ఆయన చూపిన మార్గంలోనే ప్రజాసేవే పరమావధిగా ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తామని గడ్డం బ్రదర్స్ పేర్కొన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన కాక జయంతి వేడుకలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి మల్లు పార్టీ విక్రమార్కలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా కాక కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను ముఖ్యమంత్రి ఏవంత్ రెడ్డి కొనియాడారు .పార్టీ అభివృద్ధికి నిరంతరం ఓ నిత్య కార్యకర్తల కాక పని చేశాడని తెలిపారు. నాతోపాటు నేటి తరం నాయకులు కార్యకర్తలకు ఆయన ఆదర్శప్రాయుడని చెప్పారు. ఆరు దశాబ్దాల పాటు కాంగ్రెస్ పార్టీలో వివిధ హెూదాలో పనిచేయడంతో పాటు పదవులకు వన్నెతెచ్చిన మహానేత కాగానే చెప్పారు. ఇందిరాగాంధీ కుటుంబానికి అత్యంత సన్నిహితుడు కాకాని పేర్కొన్నారు. అణగారిన వర్గాలతో పాటు అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషిచేసిన కృషి వరుడు కాకాని చెప్పారు. గూడు లేని నిరుపేదలకు ఐదు దశాబ్దాల క్రితమే మహానగరంలో గుడిసెలు వేయించి వారి గుండెల్లో కొలు తీరడంతో పాటు గుడిసెల వెంకటస్వామిగా పిలవబడ్డ ఏకైక నాయకుడు ఆయనే అని పేర్కొన్నారు. ప్రజాసేవకు నిలువెత్తు నిదర్శనం మార్గదర్శకుడు కూడా ఆయనేనని తెలిపారు. పార్టీకి ఆయన చేసిన సేవలను దృష్టిలో పెట్టుకొని జయంతిని వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని జీవో జారీ చేశామని చెప్పారు. కాకా ఆశలను ఆయన కుటుంబ సభ్యులు మరింత ముందుకు తీసుకువెళ్లాలని ఆకాంక్షించారు. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ పార్టీలో కాక తమ అందరికీ ఆదర్శమని చెప్పారు. కిందిస్థాయి నుండి ఉన్నత స్థాయికి ఎదిగిన మహా నాయకుడు అని తెలిపారు. అంతకుముందు కాకా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కాగా రాష్ట్రవ్యాప్తంగా కాక జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. హైదరాబాదులోని ట్యాంక్బండ్పై ఉన్నటువంటి కాకా విగ్రహానికి మందమర్రి కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి సాధానందం యాదవ్ దుర్గం నరేష్ గుడ్ల రమేష్ రావికంటి వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాకా జన్మదిన వేడుకలు ఓ పండుగలా ప్రభుత్వం నిర్వహించడం పట్ల అటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో పాటు ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

## కష్టానికి ప్రతిఫలమే మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియామకం



**అక్టోబర్ 05 మన వార్త ప్రతినిధి**
మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఖజా అలీముద్దీన్ బాదేపల్లి వ్యవసాయ కమిటీ నూతన డైరెక్టర్ గా జడ్చర్ల పట్టణానికి చెందిన ఎండి ఖజా అలీముద్దీన్ ను నియమించారు. రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కార్యదర్శి రఘునాథన్ రావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఖజ అలిముద్దీన్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో బాదేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పదవి రావడానికి ముఖ్య కారకులైన జడ్చర్ల ఎమ్మెల్యే జానంపల్లి అనిరుద్ రెడ్డి కిరుణపడి ఉంటానని ఆయన నమ్మకాన్ని వమ్ము చేయనని కాంగ్రెస్ పార్టీలో ఉంటూ ఎంతో మంది ఎన్నో పలోభాలకు గురిచేసినలొంగకుండా కాంగ్రెస్ పార్టీ విజయం కోసం పాటుపడానని ఇతర పార్టీలు తమకు ఆఫర్లు ఇచ్చిన వారికి లొంగకుండా ఒకే పార్టీలో ఉండి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పాటుపడాలనిజడ్చర్లనియోజకవర్గంలో జానం పల్లి అనిరుద్ రెడ్డి చేస్తున్న సేవలు చాలా గొప్పవని అలాంటి వ్యక్తి నాపై నమ్మకంతో మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా అవకాశం ఇవ్వడం ఎంతో గొప్ప విషయమని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కి రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కార్యదర్శి రఘునాథన్ రావు కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈరోజు ఆయనను స్నేహితులు బంధువులు ఖజ అలీముద్దీన్ ను శాలువాళ్ళతో పూలదండలతో ఘనమైన సన్మానం చేయడం జరిగింది.

## కాసిపేట మండలం లో ఘనంగా కాక జన్మదిన వేడుకలు



**–కాసిపేట మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్**

**మంచిర్యాల్ అక్టోబర్ 05 ( మన వార్త ప్రతినిధి )**

స్వర్గీయ కాకా వెంకటస్వామి జన్మదిన వేడుకలు మండల కేంద్రం లో ఘనంగా నిర్వహించడం జరిగింది.ముందుగా స్థానిక తహసిల్దార్ ఆఫీసులో తహసీల్దార్ భోజన్న అధ్యక్షతన కాకా చిత్ర పటానికి పూల మాల వేసి జన్మదిన వేడుకలు ప్రారంభించి.ముత్యంపల్లి గ్రామ పంచాయతి.కాసిపేట ఎంపీడీఓ ఆఫీసు లో కాక చిత్ర పటానికి పూలమాల వేసి జన్మదిన వేడుకలు ప్రారంభించడం జరిగింది.స్థానికి ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు పండ్ల పంపిణీలి చేసి.ప్రభుత్వ జూనియర్ కళాశాల లో విద్యార్థుల మధ్య కేక్ కటింగ్ చేసి అనంతరం ప్రదీప్ మాట్లాడుతు విద్యార్థులకు కాక వెంకట స్వామి యొక్క పాత్ర తొలి దశ .మలిదశ. ఉద్యమంలో కాకా పాత్ర. పెదావాళ్లకు. రిక్షా కార్మికులకు.సింగరేణి కార్మికులకు గ్రాట్యుటీ.పెన్షన్లు తెచ్చిన ఘనత కాక వెంకటస్వామిది అని కాక చేసిన సేవలు విద్యార్థులకు చెప్పడం జరిగింది..ఈ కార్యక్రమంలో మండల నాయకులు.కార్యకర్తలు పాల్గొన్నారు.

### డా.జి.యస్.ఆర్.చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నాలుగవ రోజు

## నానబియ్యం బతుకమ్మ సంబురాలు




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 5(మన వార్త ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని డా.జి.యస్.ఆర్.చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు,మాజీ రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ డా.గడల.శ్రీనివాసరావు పిలుపు మేరకు,శ్రీనగర్ కాలనీ,3వ లైన్ లో గల జనహిత ప్రాంగణంలో తెలంగాణలో పూల పూజించే పండుగను,కొత్తగూడెం ఆడపడుచులు నాలుగవ రోజు నానబియ్యం బతుకమ్మను ఆట,పాటలతో,కోలాటాలతో సంతోషంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో డా.జి.యస్.ఆర్.ట్రస్ట్ కో ఆర్డినేటర్ మోదుగు.జోగారావు,ట్రస్ట్ మేనేజర్ చంద్రగిరి.అంజి,ట్రస్ట్ సభ్యులు ఆరెల్లి.శ్రీనివాస్ పాలుగోన్నారు.

## ఘనంగా కాక జయంతి వేడుకలు..




**జమ్మికుంట, అక్టోబర్ 05( మన వార్త ప్రతినిధి):**

మాజీ కేంద్రమంత్రి గడ్డం వెంకటస్వామి 95వ జయంతి వేడుకలు మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఛైర్మెన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు, మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ లు వెంకటస్వామి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాక నిరుపేద గుండెల్లో గూడు కట్టుకున్న మహా వ్యక్తి వెంకటస్వామి అని కొనియాడారు, తెలంగాణ సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహా వ్యక్తి కాక వెంకటస్వామి అని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జీ రాజిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ వాణి, కౌన్సిలర్లు రావికంటి రాజు, దయ్యల శ్రీనివాస్ ,సిబ్బంది పాల్గొన్నారు.

## 53 మందిని రిమాండ్ కు తరలింపు..



**జమ్మికుంట, అక్టోబర్ 05( మన వార్త ప్రతినిధి):**

అక్రమంగా ఇసుక తరలిస్తున్న డ్రైవర్ల ను,ఓనర్లు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు పట్టణ సీఐ వరంగంటి రవి తెలిపారు. సీఐ వివరాల ప్రకారం సెప్టెంబర్ 26 న నాలుగు టిప్పర్లు మరియు ఇసుక డంపు దొరికిన కేసులో శనివారం రోజున కాంట్రాక్టర్ మాధవరావును పట్టుకొనగా అతను ఇచ్చిన సమాచారం మేరకు విలాసాగర్ గ్రామస్తులైన 52 మంది ఇసుక ట్రాక్టర్ల డ్రైవర్లు, ఓనర్లు విచారించగా తాము మానేరు వాగు నుండి ఇసుకను అక్రమంగా తరలించి అమ్ముకొనుటకు శంభునిపల్లి లోని పరిమళ కాలనీ వద్ద డంపు ఏర్పాటు చేసుకొని ఇసుకను తరలిస్తున్నట్లు ఒప్పుకొనగా 53 మందిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఈ కేసులో కొంతమంది పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు.

## బీపీటీకి ప్రత్యామ్నాయంగా నూతన వంగడాలు




**శంకరపట్నం,అక్టోబర్ 05(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

బిపిటి(సాంబమైసూరి)కి ప్రత్యామ్నాయంగా నూతన వంగడాలు ప్రవేశపెట్టినట్లు ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ వరి విభాగం శాస్త్రవేత్త దామోదర్ రాజు అన్నారు.శనివారం శంకరపట్నం మండలం చింతలపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో చిరు సంచుల దశలో ఉన్న వరి వంగడాల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా శాస్త్రవేత్త దామోదర్ రాజు మాట్లాడుతూ.. రానున్న మూడు సంవత్సరాల్లో బిపిటి, జై శ్రీరామ్, ఆర్.ఎన్.ఆర్ హెచ్ఎంటి,వంగడాలకు ప్రత్యామ్నాయంగా అతి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడినిచ్చే 4 నూతన వంగడాలను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. కేఎన్ఎమ్ 12472 వరి వంగడం–145 రోజుల కాలవ్యవధి బీపీటీకి ప్రత్యమ్యంగా తక్కువ పెట్టుబడితో అత్యధిక దిగుబడి వస్తుందని తెలిపారు. కేఎన్ఎమ్ 12368 సన్న రకం పంట కాల వ్యవధి 125 రోజులు.కేఎన్ఎమ్ 12510 పంట కాల వ్యవధి 135 రోజులు అన్ని తెగులకు తట్టుకుంటుందని అన్నారు.కేఎన్ఎం 7715 పంట కాల వ్యవధి 135 రోజులు. నూతన వంగడాల ప్రాముఖ్యతను రైతులకు క్లుప్తంగా వివరించారు. అదేవిధంగా చీడపీడల సస్య రక్షణ చర్యల గురించి రైతులకు వివరించారు. అనంతరం పిఎం కిసాన్ 18వ విడత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ కిరణ్ బాబు, కూనారం వ్యవసాయ పరిశోధకులు డాక్టర్ శ్రీధర్ సిద్ధి, జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ ఎన్,వెంకటేశ్వరరావు,మహేష్, శ్రీనివాస్, మానకొండూర్ ఏడిఏ శ్రీధర్,మండల వ్యవసాయ అధికారి వెంకటేష్, ఏఈఓలు రజనీకాంత్,సునంద, ఎఫ్ఎంసీ కంపెనీ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన ఎమ్మెల్యే కలిసి పాల్గొన్న టిపిసిసి సభ్యులు నాగ సీతారాములు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 5( మన వార్తా ప్రతినిధి)**

ఎమ్మెల్యేజారేఆదినారాయణతో కలిసి పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు భద్రాద్రి జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గ పరిధి చంద్రుగొండ మండలం తుంగారం పంచాయతిలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తో కలిసి టీపీసీసీ సభ్యులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాభివృద్ధిపై నిర్లక్ష్యం చూపిందని ప్రస్తుత ప్రజాపాలనలో ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించేందుకు కృషి చేస్తున్నామని, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, మాజీ జెడ్పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచ్ లు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,మహిళా నాయకులు పాల్గొన్నారు.

## బ్రాస్ బ్యాండ్ వాయిద్య కళాకారుల సంఘం మండల అధ్యక్షుడిగా మచ్చ దాసు



**ఇల్లంతకుంట అక్టోబర్05( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**

ఇల్లంతకుంట మండల బ్రాస్ బ్యాండ్,వాయిద్య కళాకారుల సంఘం అధ్యక్షుడిగా మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన మచ్చ దాసు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండలంలోని వాయిద్య కళాకారులు సమావేశమై నూతన కమిటీని ఏర్పాటు చేసుకున్నారు.అధ్యక్షుడి గా మచ్చ దాసు,ఉపాధ్యక్షుడిగా పెండ్యాల మల్లయ్య,ప్రధాన కార్యదర్శి గా తిప్పరవేని శ్రీనివాస్,కోశాధికారిగా లింగంపల్లి రవి,ప్రచార కార్యదర్శి గా మచ్చ నాగరాజు లతో పాటు కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన కమిటీకి పలువురు అభినందనలు తెలిపారు.

## మా సమస్యను పరిష్కరించండి..



**జమ్మికుంట,అక్టోబర్ 5 (మన వార్త ప్రతినిధి)**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణం లోని ఏడవ వార్డు దుర్గా కాలనీ లో పాత మణికంఠ రైస్ మిల్లు ఎదురు గల్లీలో గత 30 సంవత్సరాల నుండి పాత మేజర్ గ్రామపంచాయతీ ప్రస్తుతం మున్సిపల్ ఆ గల్లీలో 12 పిట్ల రోడ్డు ఉంది మేజర్ గ్రామపంచాయతీ చట్టం ప్రకారము రెండు వైపులా ఐదు ఫీట్లు వదిలిపెట్టి గ్రామపంచాయతీ గాని మున్సిపల్ కానీ పర్మిషన్ ఇవ్వవలసి ఉంటుంది కానీ మున్సిపల్ అధికారులు చట్టానికి విరుద్ధంగా పర్మిషన్ ఇచ్చుకుంటూ పోవడం జరుగుతుందని అలాగే అదే కాలనీకి చెందిన గడ్డం పెద్దులు తన పాత ఇల్లు నిర్మాణాన్ని కూలగొట్టి పాత కట్టడం కంటే మూడున్నర ఫీట్లు ఎక్కువ గ్రామపంచాయతీ డ్రైనేజీని ఆక్రమించుకొని నూతన నిర్మాణం ఇంటికి కోసం పర్మిషన్ తీసుకోవడం జరిగినది కానీ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి నిర్లక్ష్యం వలన రోడ్డున ఆక్రమించిన వ్యక్తి రాత్రికి రాత్రే ఇల్లు నిర్మాణం చేయడం జరుగుతుందని కాలనీవాసులు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని స్థానిక కౌన్సిలర్ ను సంప్రదించిన ఎలాంటి స్పందన రాలేదని కాలనీవాసులు అన్నారు సదరు వ్యక్తికి కౌన్సిలర్ కూడా వత్తాసు పలుకుతున్నారని కాలనీవాసులు అన్నారు ఇట్టి విషయాన్ని మున్సిపల్ అధికారులకు రాతపూర్వకంగా వినతిపత్రం ఇచ్చిన స్పందనలేకపోవడం తో జిల్లా కలెక్టర్ వినతిపత్రం అందించా అయినా మారని ఇంటి యజమాని ఎవరొచ్చినా వాళ్లను భయభ్రాంతులకు గురి చేసుకుంటూ బూతులు తిడుతూ నా ఇంటి మీదికి వస్తే నరుకుతా కొడతా అని బెరింపులకు గురి చేస్తున్నాడని కాలనీవాసులు అన్నారు ఇతను కొన్ని రోజుల క్రితం ఆ కాలనీవాసులు రోడ్డులో గోడ పెడుతున్నావని ప్రశ్నించగా దాడికి పాల్పడడం జరిగిందనీ కాలనీ వాసులు తెలిపారు. ఎవరు ముందుకు వచ్చి మాట్లాడిన వారిని దుర్భాషలాడుతూ నానా బూతులు తిట్టడం జరుగుతుందని అన్నారు. స్థానిక కాలనీ వాసి అయిన వేణు మాట్లాడుతూ ఇదే కాలని లో మేము గత 27 సంవత్సరాల నుండి ఇల్లు కట్టుకొని ఉంటున్నామని అప్పుడు అప్పటినుండి ఇప్పటివరకు మా కాలనీకి డ్రైనేజీ కానీ పైప్ లైన్ కానీ లేకపోవడం దురదృష్టకరమని గ్రామపంచాయతీ నుండి వార్డు మెంబర్లు మారిన 2011 నుండి మున్సిపల్గా మారిన కౌన్సిలర్లు గాని మున్సిపల్ అధికారులు కూడ స్పందించడం లేదని అన్నారు ఇంటి పన్నులు నల్ల పన్నులు మాత్రం మున్సిపల్ లెక్క ప్రకారమే తీసుకుంటున్నారు. కానీ మా డ్రైనేజీ లేకుండా ఇన్ని సంవత్సరాల ఉండడం జమ్మికుంట పట్టణంలోనే ఎక్కడ లేదని ఇప్పటికైనా స్పందించి మున్సిపల్ అధికారులు డ్రైనేజీలు లేకుండా కొత్తగా నిర్మిస్తున్న గృహాలను తొలగించాలని మున్సిపల్ అధికారులు ఎన్నిసార్లు నిర్మాణాన్ని ఆపిన మున్సిపల్ అధికారులకు సెలవు ఉన్న రోజులలో చట్ట విరుద్ధంగా రాత్రికి రాత్రి నిర్మాణం చేయడం జరుగుతున్నదని వారన్నారు. పైన కరెంటు లైన్ కూడా పిల్లరుకు ఆనుకొని ఉన్న లైనును కరెంటు అధికారులు నిబంధనలకు విరుద్ధంగా అట్టి వైర్లకు పైపులు తొడిగించి చేతులు దులుపుకున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు ,కరెంటు అధికారులు స్పందించి మా సమస్యను పరిష్కరించండి అన్నారు.